www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 15 నవంబర్ 2023
5


కాకినాడ శిశు గృహానికి చిన్నారి

ప్రజాశక్తి-అమలాపురం
ఉప్పలగుప్తం మండలం ఎన్. కొత్తపల్లి గ్రామం నందు ఈ నెల 3న గుర్తుతెలియని ఆడ శిశువు దొరికింది. పది రోజుల చికిత్స అనంతరం సిడబ్ల్యూసి రాజమహేంద్రవరం వారి ఆదేశాల మేరకు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ జివి.సత్యవాణి ఆధ్వర్యంలో శిశువును అమలాపురం ఏరియా ఆసుపత్రి నుంచి కాకినాడలో ఉన్న 'శిశు గృహానికి అప్పగించారు. అలాగే ఈ పాపకు సంబంధించిన రక్తసంబంధీకులు గానీ, బంధువులు గానీ ఎవరైనా ఉంటే, వారు తగిన ఆధారాలతో కాకినాడలో ఉన్న శిశు గృహానికి వెళ్లాలని సత్యవాణి మంగళవారం తెలియజేశారు.


శిశు గృహానికి చిన్నారిని అందజేస్తున్న దృశ్యం

శిథిలావస్థలో లాకులు

- వృథాగాపోతున్న నీరు
- చర్యలు చేపట్టాలని కోరుతున్న రైతులు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం
మండల కేంద్రమైన కపిలేశ్వరపురం లో 1942 వ సంవత్సరం బ్రిటిష్ హయాంలో నిర్మించిన లాకులు శిథిలావస్థకు చేరుకున్నాయి. 36, 388 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో నిర్మించిన లాకుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో వాటి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. సాగు నీటి ప్రవాహాన్ని కట్టడి చేసి మెరక ప్రాంతాలకు నీరందించేందుకు నిర్మించిన ఇరిగేషన్ తలుపులకు రంధ్రాలు పడి లీకేజీలతో పెద్ద ఎత్తున నీరు వథాగా పోతోంది. ప్రస్తుతం సాగునీటి కొరతతో మెరక ప్రాంతాల్లో వరిచేల కు నీరు అందక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అయినా సంబంధిత అధికారులు వీటిని పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రస్తుతం ఇక్కడ ఎగువ లాకులు దిగువ లాకులు తలుపులు మూతబడి తెరుచుకునే కంట్రోలింగ్ సిస్టం సక్రమంగా పనిచేయడం లేదు. ఈ లాకులకు మరమ్మతులు చేసి తలుపులకు నూతన నిర్మాణం చేపట్టాలని అధికారులు నిర్ణయించి గతంలో టెండర్లు పిలిచారు. అయితే ఆ టెండర్ ప్రక్రియ జరగక పోవడం వల్ల నిర్ణయం మాత్రం అమలుకు నోచుకోలేదు. దీంతో సాగునీరు యథావిధిగా వథా అవుతూనే ఉంది. ఇక్కడ పనిచేసేందుకు సిబ్బంది పూర్తిస్థాయిలో లేరు. ప్రస్తుతం లాక్ సూపరింటెండెంట్‌తో పాటు ఒక లస్కర్ మాత్రమే ఇక్కడ విధులు నిర్వహిస్తున్నారు. సిబ్బంది నిర్వహించేందుకు నిర్మించిన క్వార్టర్లు శిథిలావస్థకు చేరడంతో అవి నివాసానికి పనికి రాకుండా పోయాయి. దీంతో సిబ్బంది బయట ప్రాంతాల్లో అద్దెకు ఉంటూ ఇక్కడకు వచ్చి విధులు నిర్వహిస్తున్నారు .ఈ ప్రాంతం అంతా విష సర్పాల నిలయంగా మారడంతో సిబ్బంది భయం గుప్పెట్లో విధులు నిర్వహిస్తున్నారు. సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తక్షణం స్పందించి లాకు లకు మరమ్మత్తు పనులతో పాటు సినిర్మించాలని రైతులు, సిబ్బంది, మండల ప్రజలు కోరుతున్నారు.


శిథిలమైన లాకుల తలుపుల రంధ్రాల నుంచి వృథాగా పోతున్న సాగునీరు

ప్రజలకు జవాబుదారీగా ప్రభుత్వం

ప్రజాశక్తి-మండపేట
ప్రజలకే జవాబుదారీ వైసిపి ప్రభుత్వమని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజల అవసరాలు ప్రభుత్వ స్కూళ్లు, ఇళ్ల స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్ల తదితర వాటి ఫిల్లింగ్ కోసం మండలంలోని కేశవరం గ్రామంలో 2.50 క్యూబిక్ మీటర్ల గ్రావెల్ తరలింపుకు అనుమతులు తీసుకున్నామన్నారు. మూడు సార్లు ఎంఎల్‌ఎగా గెలిచిన మీరు నియోజవర్గంలో ఏమి చేస్తారో చెప్పాలన్నారు. ఓట్లు వేసి గెలిపించిన కేశవరం గ్రామ ప్రజలు మీ దష్టికి కిరాయి మనుషుల్లా కనబడుతున్నారని ప్రశ్నించారు. మట్టి, ఇసుక, గ్రావెల్ తదితర వాటికోసం ఎంఎల్‌ఎ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కొన్ని పత్రికలు ఆయనకు ఇసుకాసురుడని పేరు ఇచ్చేయన్నారు. ఏదేమైనా జనవరి నెలాఖరు నాటికి కేశవరం గ్రామంలో గత ప్రభుత్వంలో పట్టాలి ఇచ్చిన అందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. సమావేశంలో వైసిపి పట్టణ కన్వీనర్ ముమ్మిడివరపు బాపిరాజు, కౌన్సిల్ విప్ పోతంశెట్టి వరప్రసాద్, ఏడిద సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, ఎఎంసి ఛైర్మన్ సిరిపురపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి తోట

రైతు సమస్యలపై దృష్టి సారించాలి : ఎంఎల్‌సి ఐవి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్
జిల్లాలో వ్యవసాయ భూములకు గత నెల నుంచి నీటి కొరతతో నీరు అందడం లేదని, పంట చేలు ఎండిపోతున్నాయని, రైతుల సమస్యలపై దృష్టి పెట్టాలని ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు అధికారులను కోరారు. మంగళవారం ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి అధ్యక్షతన అమలాపురం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంఎల్‌సి ఐవి పాల్గొని మాట్లాడుతూ బాలల దినోత్సవం, నెహ్రూ జయంతి సందర్భంగా నెహ్రూ ప్రాపంచిక దక్పథాన్ని, పాలన విధానాన్ని, సైన్స్ అండ్ టెక్నాలజీ అభివద్ధిని, ప్రభుత్వ రంగ పరిశ్రమలు, ప్రతిష్టాత్మక వ్యవస్థలు, వ్యవసాయం, శాస్త్ర సాంకేతిక రంగాలలో నెహ్రూ కాలంలో జరిగిన అభివద్ధిని సభ దష్టికి తీసుకువచ్చారు. అమలాపురం మండలం, ఎ.వేమవరప్పాడు ఎంపియుపి స్కూల్ వాష్‌రూమ్స్ నిర్మాణపు పనులు పూర్తి చేయాలని ఎంపిపి దష్టికి తీసుకువెళ్లిన వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించినందుకు ఎంపిపి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా అమలాపురం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రొటోకాల్ పాటించలేదని గున్నేపల్లి అగ్రహారం గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి రామచంద్రావు(రాము) అధికారులను నిలదీశారు. రాము మాట్లాడుతూ ప్రొటోకాల్ పాటించలేదని, సభ్యులు కాని వారిని వేదికపై కూర్చోబెట్టారని ఎంపిడిఒను నిలదీశారు. గ్రామాలలో ప్రజాప్రతినిధులకు సరైన గౌరవం దక్కడం లేదని చిందాడగరువు జనసేన పార్టీ ఎంపిటిసి సభ్యురాలు మోటూరి కనకదుర్గ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లోకి అధికారులు వస్తున్నా సర్పంచ్‌లకు, ఎంపిటిసి సభ్యులకు సమాచారం ఇవ్వడం లేదన్నారు. దీనిపై చర్యలు తీసుకుంటామని ఎంపిడిఒ తెలిపారు. ఇంకా పలు సమస్యలపై సర్వసభ్య సమావేశంలో చర్చించారు. ముందుగా భారత దేశ తొలి ప్రధానమంత్రి నెహ్రూ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎంఎల్‌సి ఐవి, రాష్ట్ర బిసి కార్పొరేషన్ డైరెక్టర్ కరేళ్ల రమేష్ బాబు, ఎఎంసి ఛైర్‌పర్సన్ దంగేటి డోలామణి, జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి, వైస్ ఎంపిపి పాలమూరి బాలకృష్ణ తదితరులు జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మండలపరిషత్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

జిల్లాలో 'దిశా' యాప్‌పై మెగా డ్రైవ్

ప్రజాశక్తి-యంత్రాంగం
రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఉత్తర్వులు ప్రకార జిల్లాలో దిశ మెగా డ్రైవ్ మంగళవారం నిర్వహించారు.
అమలాపురం జిల్లా ఎస్‌పి శ్రీధర్, అదనపు ఎస్‌పి ఖాదర్ బాషా ఆధ్వర్యంలో కోనసీమ జిల్లాలో దిశ యాప్ మెగా డ్రైవ్ నిర్వహించారు. జిల్లా దిశా డిఎస్‌పి మురళీమోహన్, అమలాపురం డిఎస్‌పి ఎం. అంబికా ప్రసాద్, రామచంద్రపురం డిఎస్‌పి.టిఎస్ఆర్ కె.ప్రసాద్ లు జిల్లా పోలీసు సిబ్బంది తో మహిళా పోలీసులతో దిశా యాప్ రిజిస్ట్రేషన్స్ చేయించారు. ఈ ఒక్కరోజే 22,000 పైగా దిశ యాప్ రిజిస్ట్రేషన్ చేయించినట్లు దిశా డిఎస్‌పి మురళీమోహన్ తెలిపారు. **ఆలమూరు** ప్రభుత్వం ప్రవేశపెట్టిన దిశయాప్ మహిళల రక్షణకు ఉపయోగపడుతుందని ఎస్ఐ శ్రీను నాయక్ అన్నారు. పలు ప్రధాన ముఖ్య కూడళ్ల వద్ద గ్రామ, వార్డు మహిళా పోలీసులతో కలిసి ఆయన ఆధ్వర్యంలో మహి ళలు, యువతకు దిశా యాప్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు. **మామిడికుదురు** దిశ యాప్ మీ చెంత ఉంటే మీకు రక్షణగా పోలీసు ఉన్నట్లేనని మామిడికుదురు ఎస్ఐ పివివిఎస్.వి సురేష్ తెలిపారు. కొత్తపేట డిఎస్‌పి, పి.గన్నవరం సిఐల ఆధ్వర్యంలో నగరం, పి.గన్నవరం, అంబాజీపేట, అయినవిల్లి ఎస్ఐలు హరికోటి శాస్త్రి, ఎ.చైతన్య కుమార్, కె.సురేష్ బాబు పర్యవేక్షణలో ప్రధాన సెంటర్లలో మెగా డ్రైవ్ నిర్వహించారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధి లోని ప్రధాన సెంటర్ లు, కాలేజీలు, పాఠశాలలు వద్ద పోలీస్ కానిస్టేబుల్, సచివాలయ మహిళా పోలీసులు దిశ యాప్ డౌన్‌లోడ్ చేసి వాటిపై అవగాహన కల్పించారు.


పాల్గొన్న అమలాపురం డిఎస్‌పి అంబికా ప్రసాద్


పాశర్లపూడిలో అవగాహన కల్పిస్తున్న పోలీసులు


మాట్లాడుతున్న ఆలమూరు ఎస్ఐ శ్రీను నాయక్

భూ సర్వే త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రజాశక్తి-ఆలమూరు
సమగ్ర భూ సర్వే త్వరితగతన పూర్తి చేయాలని సర్వే అండ్ ల్యాండ్స్ రికార్డుల శాఖకు చెందిన జిల్లా ఇన్‌స్పెక్టర్ సర్వే ఎం.శ్రీనివాస్ సిబ్బందిని ఆదేశించారు. కలెక్టర్ హిమాన్ను శుక్ల ఆదేశాల మేరకు జొన్నాడలో జరుగుతున్న సమగ్ర భూ సర్వే పనులను ఆయన తహశీల్దార్ ఐపి.శెట్టి, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే ప్రభాకరరావు, మండల సర్వేయర్ సందీప్ కుమార్‌లతో కలసి మంగళవారం పరిశీలించారు. ముందుగా స్థానిక భూమి గల రైతులను వివరాలు అడిగి తెలుసుకుని, క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధి 15 రెవెన్యూ గ్రామాల్లో ఈ గ్రామం మినహా మిగిలిన గ్రామాలన్నీ ఇప్పటికే సర్వే పూర్తయిందన్నారు. ఈ గ్రామంలో ఎకరం 3036.07 సెంట్ల భూమి కలదన్నారు. ఇక్కడ ఈ ఏడాది సెప్టెంబరు నుంచి సర్వే పనులు జరుగు తున్నాయన్నారు. కార్యక్రమంలో విఆర్ఒలు వెంక టేశ్వరరావు, సూర్యనారాయణ, విలేజ్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.


రికార్డులు పరిశీలన చేస్తున్న శ్రీనివాస్

'అక్రమ ఓట్ల తొలగింపుపై కోర్టును ఆశ్రయిస్తాం'

ప్రజాశక్తి-రావులపాలెం
అధికారులు అధికార పార్టీ నేతల ఒత్తిళ్లతో అక్రమంగా ఓట్లు తొలగిస్తున్నారని, ఓట్ల తొలగింపు ప్రక్రియ అన్యాయం అని అవసరమైతే కోర్టును ఆశ్రయిస్తామని కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్, మాజీ ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం రావులపాలెం టిడిపి కార్యాలయంలో సత్యానందరావు పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ కొత్తపేట నియోజకవర్గంలో ఓట్ల తొలగింపు ప్రక్రియ అన్యాయమన్నారు. నిబంధనలు పాటించకుండా ఓట్లను తొలగిస్తున్నారన్నారు. ఓటర్ లిస్టులో వైసిపి నాయకుల చేతివాటం చూపిస్తున్నారని టిడిపి సానుభూతి పరుల ఓట్ల తొలగింపుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వైసిపి నాయకుల అరాచకాలు ఓటరు లిస్ట్ పై కూడా వుందని సత్యానందరావు ఆరోపించారు.


వంట పాత్రలు అందిస్తున్న ఎంఎల్ఎ చిట్టిబాబు

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి-మామిడికుదురు
ప్రజాసంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. పి.గన్నవరం మండలంలో నరేంద్రపురంలో గడప గడపకూ వైసిపి నిధులు రూ.40 లక్షల వ్యయంతో నిర్మించే పలుచోట్ల సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం ఎంఎల్ఎ శంకు స్థాపన చేశారు. సర్పంచ్ బీర వెంకమాంబ బాబూజీ అధ్యక్షతన హైస్కూల్ నందు బాలల దినోత్సవం సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి ఎంఎల్ఎ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ప్రభుత్వం నుంచి సరఫరా అయిన వంట పాత్రలను హైస్కూల్లో మధ్యాహ్న భోజన నిర్వాహకులకు అంద జేశారు. అదేవిధంగా లైబ్రరీ పుస్తకాలను హైస్కూల్ విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఇఒ కోన హెలీన, సొసైటీ ఛైర్‌పర్సన్ మెల్లం మహాలక్ష్మి ప్రసాద్, హైస్కూ ల్ హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శివ భగవాన్‌కు పరామర్శ

ప్రజాశక్తి-మండపేట
ప్రమాదంలో గాయపడి ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండపేట వైసిపి నాయకులు సాధనాల శివ భగవాన్‌ను అమలాపురం ఎంపీ చింతా అనురాధ మంగళవారం పరామర్శించారు. శివ ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈమె వెంట మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజాబాబు, సిరంగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న డిఎల్‌డిఒ ప్రభాకర్రావు

'జగనన్నకు చెబుదాం' పై అవగాహన

ప్రజాశక్తి-ఆలమూరు
మండల పరిషత్ కార్యాలయంలో కార్యదర్శులకు, విఆర్ఒలకు డిజిటల్ అసిస్టెంట్లకు 'జగన్‌కు చెబుదాం' స్పందన కార్యక్రమంపై డిఎల్‌డిఒ ఎం.ప్రభాకర్రావు, తహశీల్దార్ ఐపి.శెట్టి ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈ నెల 15న మండలంలో కొత్తూరు సెం టర్ వద్ద గల ఎస్‌జెఆర్ ఫంక్షన్ హాల్ నందు జిల్లా స్థాయి అధికార యంత్రాంగంతో స్పందన కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు వారు తెలిపారు. ఫిర్యాదుదారులు వారి యొక్క సమస్య రాసిన పత్రానికి, ఆధార్ నకలపై ఫోన్ నెంబరు రాసి జత పరచా లన్నారు. ఈ సమాచారాన్ని గ్రామ, వార్డు పరిధిలో వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి వివరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్య క్రమ ంలో మండల పరిషత్ ఎఒ రామ్ స్వరూప్, ఇఒపిఆర్‌డి రాజ్ కుమార్, డిటి జానకిరామయ్య, ఎపిఎం ఎం.ధనరాజు, ఎపిఒ ప్రసా ద్, ఉపాధి ఇసి కామత్, కార్యదర్శులు, విఆర్ఒలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆలమూరు మండలంలో 'స్పందన '

ప్రజాశక్తి-అమలాపురం
జిల్లాలోని కొత్తపేట రెవెన్యూ డివిజన్ పరిధిలో ఈనెల 15న బుధవారం ఆలమూరు మండలంలో మండల స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన, జగనన్నకు చెబుదాం కార్యక్రమం జిల్లాస్థాయి అధికారులతో మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యం నందు నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని,మండల పరిధిలోని సమస్యలను జగనన్న చెబుదాం కార్యక్రమం దృష్టికి తీసుకుని వచ్చి స్థానికంగా హాజరైన జిల్లా స్థాయి అధికారుల ద్వారా తగు పరిష్కార మార్గాల కోరాలని ఆయన ఆ ప్రక టనలో విజ్ఞప్తి చేశారు.

'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే'

ప్రజాశక్తి-యంత్రాంగం
జిల్లాలో పలుచోట్ల ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం మంగళవారం జరిగింది. వివరాలు..
రామచంద్రపురం ఆంధ్రప్రదేశ్లో ప్రస్తుతం అమలు అవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగించాలంటే తిరిగి జగన్‌ను ఎన్నుకోవాలని ఎంపిపి అంబటి భవాని పిలుపునిచ్చారు. ద్రాక్షారామ గ్రామ పంచా యతీ కార్యాలయం వద్ద మంగళవారం జరిగిన ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ద్రాక్షారామ గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జెడ్‌పిటిసి సభ్యులు మెర్నీడి వెంకటేశ్వరరావు, ఉప సర్పంచ్ బుచ్చిరాజు, పలువురు వైసిపి కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **అమలాపురం(అల్లవరం)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనే మళ్లీ ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం అల్లవరం సచివాలయం 1 పరిధిలో గ్రామ సర్పంచ్ బొమ్ము బాల వేణి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు ఈకార్యక్రమంలో ఎంఎల్‌సి, ఎపి శాసనసభ ఎస్‌సి సంక్షేమ అభివృద్ధి కమిటీ సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ పాల్గొని సచివాలయం పరిధిలో సుమారుగా రూ.26 కోట్ల 56 లక్షల సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. బొమ్మి ఇజ్రాయిల్ మాట్లాడుతూ పేదలు బాగుండాలంటే మళ్లీ ఈ రాష్ట్రానికి వైఎస్ జగన్ అవస రమన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఇళ్ల శేషగిరిరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు కొనుకు గౌతమి , ఎంపిడిఒ కృష్ణ మోహన్,మండల పార్టీ అధ్యక్షులు కొనుకు బాపూజీ , వైస్ ఎంపిపి వడ్డీ గంగ తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** అమలాపురం మండలం సాకుర్రు, గున్నేపల్లి అగ్రహారం గ్రామాలలో ఆంధ్రప్రదేశకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దంగేటి డొలమణి రుద్ర,ఎంపిపి కుడిపూడి భాగ్యలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి, రూరల్ మండలం పార్టీ అధ్యక్షులు బొంతు గోవింద శెట్టి, నాగబత్తుల కొండ తదితరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న రామచంద్రపురం ఎంపిపి భవాని

అన్న ప్రసాద భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం

ప్రజాశక్తి-ఆత్రేయపురం
వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న వకుళ మాత అన్న ప్రసాద భవన నిర్మాణానికి మంగళవారం జీలుగుమిల్లి కి చెందిన అమ్మీజురి నవీన్ కుమార్ వైష్ణవి దంపతులు రూ.1,16,116 విరాళాన్ని ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఇఒ సత్యనారాయణ రాజులకు అందజేశారు. వీరికి స్వామివారి దర్శనం అనంతరం స్వామి చిత్రపటాన్ని అందజేసి కతజ్ఞతలు తెలియజేశారు.



కేక్ కట్ చేస్తున్న పట్టాభి రామయ్య చౌదరి

ఘనంగా పట్టాభి పుట్టిన రోజు

ప్రజాశక్తి-మండపేట
రైస్ మిలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, వైసిపి రాష్ట్ర సీనియర్ నాయకులు వేగుళ్ల పట్టాభి రామయ్యచౌదరి పుట్టినరోజు వేడుకలు స్థానిక బైపాస్ రోడ్డులోని అరవింద రైస్ మిల్లు ఆవరణలో అభిమానుల నడుమ మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, మాజీ ఎంఎల్ఎ బిక్కిన కృష్ణార్జున చౌదరి, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబు, కౌన్సిల్ సభ్యులు, వైసిపి నాయకులు కొమ్ము రాంబాబు తదితరులు పట్టాభి ని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత పట్టాభి కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, వైసిపి నాయకులు మెండు మురళి, కొవ్వాడ అప్పనబాబు తదితరులు పాల్గొన్నారు.


రూ.21వేలు అందజేస్తున్న 'శాలివాహన' సంఘం

బాధితునికి ఆర్థిక సాయం


ప్రజాశక్తి-రామచంద్రపురం
వెల్ల గ్రామంలో అనారోగ్యానికి గురైన కోటిపల్లి త్రిమూర్తులుకు జిల్లా శాలివాహన కుమ్మర సంక్షేమ సంఘం రూ. 21వేల సాయం మంగళ వారం అందజేసింది. అధ్యక్షులు మానేపల్లి వీరబ్రహ్మం ప్రోద్బలంతో దాలిపర్తి భీమేశ్వరరావు రామచంద్రపురం మండలం అధ్యక్షులు మాగాపు శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి ఏడిద వీరబాబు కోశాధికారి పేరూరి వెంకటేష్, కోటిపల్లి రమేష్ ర్యాలీ వెంకన్న కోటిపల్లి సుబ్బారావు దేవగుప్తాపు వెంకటరావు కోటిపల్లి రామశివ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు కుర్చీలు, ఫ్యాన్లు బహూకరణ

ప్రజాశక్తి-అమలాపురం రూరల్
జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా అమలాపురం రూరల్ కామనగరువు పంచాయతీ పరిధిలో గల అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు మంగళవారం సర్పంచ్ నక్కా అరుణకుమారి సొంత ఖర్చుతో 50 కుర్చీలు, 8 ఫ్యాన్‌లు సమకూర్చారు. వీటిని సర్పంచ్ చేతుల మీదుగా బహూకరించారు. అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు కలిపి బడుగు వారి పేట అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, చొల్లంగి శ్రీను, గుత్తుల నాగేంద్ర, దేవరపల్లి భవాని, రాజలపూడి నాగేశ్వరరావు, కామన రమాదేవి, కుంచె దుర్గ, తొత్తరముడి శ్రీను, సందాల లక్ష్మీ దుర్గ, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.


కుర్చీలు, ఫ్యాన్లు బహూకరిస్తున్న కామనగరువు సర్పంచ్ అరుణకుమారి

కార్టూ'నిజం'



గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-యంత్రాంగం
జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు గ్రంథాలయాల ఆవశ్యకతను వివరించారు.
అమలాపురం గ్రంథాలయ విజ్ఞాన దేవాలయాలని అమలాపురం మున్సిపల్ కౌన్సిలర్ కట్టోజూ సన్యాయిదాసు అన్నారు. గాంధీ బజార్ లోని ప్రథమ శ్రేణిశాఖ గ్రంథాలయం వారోత్సవాలు ప్రారంభ మయ్యాయి. శ్రీ శ్రీ కళావేదిక జిల్లా అధ్యక్షులు నల్లా నరసింహమూర్తి, కోనసీమ రచయితల సంఘం అధ్యక్షులు బివి.సత్యనారాయణ, సాయి సంజీవినీ మహిళా వాకర్సు యోగా ఆరోగ్య సంస్థ అధ్యక్షురాలు జల్లి సుజాత తదితరులు ప్రసంగించారు.. సభకు ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయ ఇన్చార్జి గ్రంథాలయాధికారి పోలిశెట్టి సత్యనారాయణ మూర్తి అధ్యక్షత వహించారు. **అమలాపురం(అల్లవరం)** అల్లవరంలో తృతీయ శ్రేణి గ్రంథాలయంలో గ్రంథాలయా వారోత్సవాలు గ్రంథాలయ అధికారిని వి. ద్వారకామణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. **రామచంద్రపురం** గ్రంథాలయాలు వారోత్స వాలు పురస్కరించుకుని రామచంద్రపురం ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన సభలో హెచ్ఎం.అంబేద్కర్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమ ంలో ఉపాధ్యాయులు, లైబ్రేరియన్ దడాల వెంకటరమణ విద్యార్థులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** శాఖా గ్రంథాలయంలో వారోత్సవాల్లో గ్రంథాల యాధికారిణి డి.శివకుమారి ఆధ్వర్యంలో సర్పంచ్ సాక శ్రీనువాస్ అధ్యక్షతన జరిగాయి. ఉపాధ్యాయులు చిట్టూరి వెంకట శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం** ఉప్పలగుప్తం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి సలాది నాగేశ్వరరావు అధ్యక్షతన వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, ఎంపిటిసి సభ్యులు తాళ్ళ లక్ష్మీనరసయమ్మ, ఎంఇఒ సత్తి సత్య కష్ణ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు. భీమనపల్లిలో సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ అధ్యక్షతన శాఖా గ్రంథాలయ అధికారి నిమ్మకాయల శేషు గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. **కొత్తపేట** గ్రంథాలయం వారోత్సవాలు కొత్తపేట శాఖ గ్రంథాలయం నందు గ్రంథ పాలకురాలు కుంచే సునీత ఆధ్వర్యంలో జరిగాయి. ఎంపిపి మార్గన గంగాధర్ రావు, జెడ్‌పిటిసి సభ్యురాలు గూడపాటి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.


రామచంద్రపురంలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎం.అంబేద్కర్

మాజీ ప్రధాని నెహ్రూకు ఘన నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం
మాజీ ప్రధాని చాచా నెహ్రూ జయంతిని, బాలల దినోత్సవాన్ని జిల్లాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.
అమలాపురం జవహర్లాల్ నెహ్రూ తొలి ప్రధానమంత్రిగా భారత దేశ ప్రజాస్వామ్య, ఆర్థిక వ్యవస్థలకు గట్టి పునాదులు వేశారని జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ నందు నెహ్రూ జయంతిని, బాలల దినో త్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఎఒ కాశీ విశ్వేశ్వరరావు, సెక్షన్ అధికారిని సుబ్బలక్ష్మి రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. **ఆత్రేయపురం** మెయిన్ ప్రాథమిక పాఠశాల్లో విద్యార్థులకు వివిధ పోటీలలో నిర్వహించారు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు యుకెకు చెందిన ప్రవాస ఆంధ్రుడు ఎ. రాజగోపాల్ ఆర్థిక సౌజన్యంతో సమకూర్చిన కాపీ రైటింగ్ పుస్తకాలు,స్టేషనరీ పాఠశాల ప్రధానో పాధ్యాయులు వై. వెంకట్రాజు అందించారు. **మండపేట** స్థానిక మారేడుబాక రోడ్డులోని ఎంపిఎస్ జూనియర్ కళాశాల్లో, స్థానిక సంగమేశ్వర కాలనీలోని ఎంపిపి పాఠశాల్లో బాలల దినోత్సవం నిర్వహించారు. **రామచంద్రపురం** పట్టణంలోని మోడరన్ హైస్కూల్లో జరిగిన వేడుకల్లో విద్యాసంస్థల అధినేత లయన్ జి.వి.రావు మాట్లాడారు. ద్రాక్షారంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ప్రిన్సిపల్ గ్రంధి లీలా వంశీకృష్ణ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం నిర్వహించారు. **రావులపాలెం** రావులపాడు యూపీ స్కూల్లో బాలల దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి.సునీత ఆధ్వర్యంలో నిర్వహించారు. కెనరా బ్యాంక్ వారు ఒక్కొక్కరికి 2,500 చొప్పున ఇద్దరు బాలికలకు స్కాలర్ షిప్ , బ్యాంక్ ఆఫ్ బరోడా వారు రూ.5వేలు బహుమతులు అందజేశారు. మాజీ ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ ఎస్‌జెఎం.ఎడ్వర్డ్ సౌండ్ సిస్టం పాఠశాల కు బహూ కరించారు. **కొత్తపేట** బాలల దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు అవగాహన సదస్సును మోడేకుర్రు ఎంపిపిఎస్ పాఠశాల నందు ఏర్పాటు చేశారు. **ఆలమూరు** చెముడులంక నేతాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు నెహ్రూ జయంతి పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ తమ్మన శ్రీనివాస్, స్కూల్ కరస్పాండెంట్ యెరుబండి శ్రీనివాసు, ప్రిన్సిపల్ సునంద తదితరులు పాల్గొన్నారు.


నెహ్రూ చిత్రం పటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ తదితరులు

నేరాలు ఘోరాలు

పట్టుబడిన రేషన్ వాహనంపై దర్యాప్తు

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరంలో సోమవారం రాత్రి పోలీసులకు అందిన సమాచారం మేరకు ప్రభుత్వ రేషన్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు దర్యాప్తు నిమిత్తం పౌరసరఫరాల శాఖకు వాహనాన్ని అప్పగించారు. సీతానగరం ఎంఎస్ఒ అచ్యుత కుమారి ఆదేశాలతో గోకవరం ఎంఎస్ఒ విచారణ చేపట్టారు. 22 బియ్యం బస్తాలు, కేజీ వంతున 30 గోధుమ పిండి ప్యాకెట్లు, 40 పంచదార ప్యాకెట్లు ఉన్నాయని, అకస్మాత్తుగా బంధువులకు ఆరోగ్యం బాగోలేదని రేషన్ వాహనంతో తంటికొండ నుంచి సీతానగరం వచ్చినట్లు డ్రైవర్ వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. స్టాక్ రిజిస్టర్, అమ్ముడైన సరుకులకు లెక్కలు చూస్తున్నామని పౌరసరఫరాల అధికారులు తెలిపారు.

1250 కేజీల రేషన్ బియ్యం సీజ్

ప్రజాశక్తి-అంబాజీపేట

ముక్కామల వెంకటలక్ష్మి బియ్యం దుకాణంలో ఆకస్మిక తనిఖీల్లో భాగంగా మంగళవారం రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు జక్కంపూడి కిరణ్ తనిఖీ నిర్వహించారు. అమలాపురంలో ఏలేశ్వరపు రాధాకృష్ణ రైస్ గోడౌన్,షాపుల్లోనూ తనిఖీ చేశారు. 1,250 కేజీల అక్రమ రేషన్ బియ్యం గుర్తించారు. సిఎస్ డిటి మరియు విఆర్ఒల సమక్షంలో సీజ్ చేసి అంబాజీపేట స్టాక్ పాయికు తరలించారు. వీరిపై 6ఎ కేసు నమోదు చేశామని తెలిపారు.

అగ్ని ప్రమాదంలో ట్రాక్టర్ దగ్ధం

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలం లోని వేంగాయమ్మపురం గ్రామం లో మంగళవారం ట్రాక్టర్ బ్యాటరీ షార్ట్ వల్ల అగ్ని ప్రమాదం జరిగిందని అగ్ని మాపక అధికారి లక్ష్మణ్ తెలిపారు. చవలం సుబ్బలక్ష్మి కి చెందిన ట్రాక్టర్ ఒక్క సారిగా బ్యాటరీ నుంచి మంటలు వ్యాపించి పాక్షికంగా దగ్ధమైంది అని తెలిపారు. ఈ ప్రమాదం లో రూ. 80వేల నష్టం వాటిల్లినట్టు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న రిటైర్డ్ తహశీల్దార్ గౌరీ నాయుడు

కుల గణనపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ కచేరి పేటలోని సుందరయ్య భవనంలో తోలుబొమ్మలాట కులస్తులకు సమగ్ర కుల గణనపై అవగాహన సదస్సు జరిగినది. ఈ సదస్సుకు రిటైర్డ్ తహశీల్దార్ కె.గౌరీనాయుడు, సామాజిక కార్యకర్త పి.రామకృష్ణ, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు యుఎస్ఎన్.రెడ్డి, సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, తోలుబొమ్మలాట వృత్తి కళాకారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు అనపర్తి ఏడుకొండలు, అనపర్తి భీమన్న, తోట బాలకష్ణ, తోలుబొమ్మలాట కుల సంఘ నాయకులు, మహిళలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపల్లి బాలబాలాజీ శాశ్వత నిత్య అన్నదాన ట్రస్ట్ కు మడికి వాసులు ముసునూరి శేష గిరిరావు వెంకట రాజేశ్వరి దంపతులు పెళ్లి రోజు) ప్రతి ఏటా నవంబర్ -14న) అన్నదానము జరిపించు నిమిత్తం మంగళవారం రూ.25,002 నిత్య అన్నదాన ట్రస్ట్ నకు విరాళంగా ఇచ్చారని ఆలయ సహాయ కమిషనర్ మరియు ఇఒ జి.మాధవి తెలిపారు ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు చిట్టాల సత్తిబాబు, గూటం శ్రీనివాస్, అర్చకులు దాత దంపతులకు స్వామివారి చిత్రపటం అందజేశారు.

భీమనపల్లిలో సహకార వారోత్సవాలు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

భీమనపల్లిలో 70వ అఖిలభారత సహకార వారోత్సవాల కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. సహకార సొసైటీ కార్యాలయం వద్ద స్థానిక సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సహకార పతాకాన్ని సహకార సంఘం డైరెక్టర్ దేవరపల్లి రామ్ గోపాల్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సహకార సంఘ సభ్యులు జె.శ్రీనివాసరాజు,వై. నాగేశ్వరరావు, సిఇఒ, పి.దుర్గాప్రసాద్, ఆర్ బి కె సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారులకు పండ్ల పంపిణీ

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం కొంకాపల్లి లూయీ అంధుల పాఠశాలలో చిన్నారులకు అమలాపురం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు లింగోలు పండు పళ్ల అందజేశారు. మంగళవారం అంధుల పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పండు మాట్లాడుతూ జనసేన పార్టీ తరపున లూయీ అంధుల పాఠశాలకు అన్నివేళలా అందుబాటులో ఉంటామని, విద్యార్థులకు విద్యా పరంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమకు తెలియజేయాలని పాఠశాల యాజమాన్య సిబ్బంది శ్రీనివాస్ కి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలిశెట్టి బాబులు, నల్లా వెంకటేశ్వరరావు, కరిముళ్ళ బాబా తదితరులు పాల్గొన్నారు.

ఫిర్కియాప్‌తో సామర్థ్యం పెంపు

ప్రజాశక్తి-ఆలమూరు

ఫిర్కియాప్‌లో ఉపాధ్యాయులంతా లాగిన్ అయ్యి తమ బోధన సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ అధికారి పి.రాంబాబు సూచించారు. ఆయన అధ్యక్షతన ఆలమూరు విద్యావనరుల శాఖ కార్యాలయంలో ఎంఇఒ-1 శాలెం రాజు, ఎంఇఒ-2 సుబ్బరాజుల ఆధ్వర్యంలో మంగళవారం పలు మండలాల విద్యాశాఖ అధికారులు-2, సిఆర్ఎంటిలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.

యానాం వార్తలు

భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - యానాం

నిరుపేద కుటుంబాలకు చెందిన 32 ఎకరాల భూమికి సంబంధించి తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ఉదయం తెలుగు జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు, మల్లాడి సత్తిబాబు బాధితులతోకలిసి ఆర్ఎఒ మునిస్వామి, సిఐ షణ్ముగంలకు ఫిర్యాదు చేశారు. అనంతరం బాదితులు మాట్లాడుతూ తప్పుడు డాక్యుమెంట్లను సష్టించి ఒఎన్‌జిసి సంస్థ వద్ద కోట్లాది రూపాయలు డబ్బు తీసుకోవాలనుకున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. తమ భూములు మందపాటి బయ్యన్న పశువులకు గడ్డి పెంచుకోవడానికి లీజుకు తీసుకున్నాడన్నారు. అధికారులను మభ్యపెట్టి తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించారన్నారు. ఆ భూమిని చమురు సంస్థలకు అమ్ముతున్నట్లుగా సమాచారం వచ్చిందన్నారు. దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాడి భీరాస్వామి,జాన్,గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ బాలల దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు,ప్రైవేటు పాఠశాలలోను మంగళవారం అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యానాం విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక చిల్డ్రన్స్ ఆడిటోరియంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎఒ మునిస్వామి పాల్గొన్నారు. తొలుత నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్, ఎడిపిసి కమిటీ ప్రభాకర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్థానిక మెట్టకూరు రీజెన్సీ పబ్లిక్ స్కూల్లో బాలల దినోత్సవం సందర్భంగా ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.

కులగణనలో పారదర్శకత అవసరం : ఎంఎల్‌సి ఐవి

ప్రజాశక్తి-కాకినాడ

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న కుల గణనలో పారదర్శకత అవసరమని ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు అన్నారు. టిడిపి బిసి విభాగం ఆధ్వర్యంలో బిసిలకు ప్రభుత్వం నమ్మకద్రోహంపై ఐక్య పోరాటం, కుల సంఘాలు, ప్రజాసంఘాలు అఖిల పక్షాలతో రౌండ్ టేబుల్ సమావేశం కాకినాడలోని సూర్యకళా మందిరంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐవి ఈ సందర్భంగా మాట్లాడారు. 1931 తర్వాత దేశంలో బిసి కుల గణన జరగలేదన్నారు. దేశానికి ఆదర్శంగా బీహార్ రాష్ట్రం తొలిసారిగా కుల గణన చేసి ఈ ఏడాది అక్టోబర్ 2న నివేదిక ప్రకటించడం అభినందనీయమన్నారు. అదే విధంగా రాష్ట్రంలోనూ జరగాలన్నారు. మోడీ ప్రభుత్వం మనువాద దక్పథంతో కుల గణనను వ్యతిరేకించడం అన్యాయమన్నారు. వ్యవస్థలో సమూలంగా మార్పులు చేయడం ద్వారానే సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు. నేటికీ సమాజంలో ఎస్‌సి, ఎస్‌టి, బిసిలు శ్రమ చేసే వర్గంగానే ఉన్నారన్నారు. కుల గణన ద్వారా రాజ్యాంగ పదవుల్లో విద్యా, ఉద్యోగాల్లో వీరికి సామాజిక న్యాయం అందాలన్నారు.



అఖిల పక్షాల రౌండు టేబుల్‌సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

ఏపీ రాజకీయాల్లో అధికారమంతా రెండు ఆధిపత్య కులాల చేతుల్లోనే నడుస్తుందన్నారు. బూర్జువా రాజకీయ పార్టీల్లో ఉన్నవాళ్లు ఆ పార్టీ తీసుకునే ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కోలేకపోతున్నారన్నారు. మంత్రులుగా ఉన్నా వాళ్ల చేతుల్లో నిర్ణయాధికారం ఉండడం లేదన్నారు. కొందరికే పదవులు దక్కిన ఆయా సామాజిక వర్గాల వారందరికీ మొత్తంగా మేలు జరగడం లేదన్నారు. అందువలన సామాజిక న్యాయం కోసం వ్యవస్థలో మార్పులు కోసం పోరాటాలని పిలుపునిచ్చారు. వైసిపి పాలనలో రాజకీయ విద్వేషాలు, లా అండ్ ఆర్డర్ తో ప్రజా ఉద్యమాలను అణచివేయడం తప్ప ఏమీ సాధించలేదన్నారు. ఈ కార్యక్రమానికి కాకినాడ సిటీ మాజీ ఎంఎల్‌ఎ వనమాడి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా పలువురు బీసీ సామాజిక వర్గాలకు చెందిన నాయకులు మాట్లాడారు. జిల్లాకు చెందిన మంత్రి చెల్లుబోయిన వేణు బీసీలకు అండగా ఉండి ఆత్మగౌరవం నింపకపోగా వైసీపీ పెద్దల కాళ్లపై మోకరిల్లడాన్ని వారు తప్పుబట్టారు. బీసీలను తలదించుకునే స్థాయికి వేణు దిగజార్చారన్నారు. తొలుత నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే, మాజీ సిఎం ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి ‘ఎవ్వారపు రామారావు, టిడిపి నాయకులు రెడ్డి సుబ్రహ్మణ్యం, కాకినాడ రామారావు, పెంకే శ్రీనివాస్ బాబా, చప్పిడి వెంకటేశ్వరరావు, గుత్తుల రమణ, నురుకుర్తి వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు తాటిపాక మధు, సిపిఎం నాయకులు పలివెల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణను ప్రధాని సమర్ధించడం విచారకరం

ప్రజాశక్తి- పిఠాపురం

దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఎస్‌సి వర్గీకరణను సమర్ధించడం విచారకరమని ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గుబ్బల రాజు అన్నారు. మంగళవారం మంగయమ్మరావుపేటలోని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా వెంకట్రావు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. తొలుత అంబేద్కర్, పివి.రావు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజు హాజరై మాట్లాడారు. వర్గీకరణకు చట్టపరమైన అడ్డంకులు తొలగిస్తామని ప్రధాని మాట ఇవ్వడం అంటే దేశ ప్రధానిగా కులతత్వాన్ని ప్రోత్సహించడమేనన్నారు. అశాస్త్రీయమైన, హేతుబద్ధతలేని ఎస్‌సి వర్గీకరణ అంశాన్ని ప్రోత్సహించడం అంటే ఎస్‌సిల ఐక్యతను, అభివృద్ధిని అడ్డుకోవడమేనన్నారు. ఎస్‌సి కులాలను సూక్ష్మ విభజన చేయలేమని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బిజెపి ప్రభుత్వం ముగిసిపోయిన ఎస్‌సి వర్గీకరణ అంశాన్ని తిరిగి తెరపైకి తీసుకొచ్చి దళితుల ఐక్యతను దెబ్బతీసంతన్నారు. వర్గీకరణకు ఏ పార్టీ మద్దతు ఇచ్చినా రాష్ట్రంలో 11 శాతంగా ఉన్న మాలలు ఆ ఆ పార్టీని భూస్థాపితం చేస్తామన్నారు. సమావేశంలో మాల మహానాడు నాయకులు ఎం.కృపానందం, తదితరులు పాల్గొన్నారు.

రత్నగిరిపై కార్తీక మాసం ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా ఏర్పాట్లు పూర్తి చేశామని దేవస్థానం ఇఒ ఆజాద్ తెలిపారు మంగళవారం సాయంత్రం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కార్తీక మాసంలో 2 లక్షల వరకూ వ్రతాలు జరుగుతాయని అంచనా వేస్తున్నామన్నారు. గతంలో కంటే అదనపు మండపాలు టికెట్ కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టామన్నారు. దర్శనం క్యూలైన్‌లో 1000 వరకు భక్తులు ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. సుమారు 30 లక్షలు ప్రసాదం ప్యాకెట్లు తయారు చేసేందుకు అన్ని ఏర్పాట్లూ చేశామన్నారు. వికలాంగులు, వృద్ధుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. తలనీలాలు శాలలను కొండ దిగున, ు హరిహర సాధన వద్ద ఏర్పాటు చేశామని తెలిపారు. ఛైర్మన్ రోహిత్‌ని సమన్వయం చేసుకుంటూ తమ సిబ్బందిని అప్రమత్తం అయ్యేలా ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ఎక్కడైనా ఇబ్బంది కలిగిన సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేందుకు వెనుకడేది లేదని స్పష్టం చేశారు

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

చట్టాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎస్‌పి సతీష్ కుమార్ అన్నారు. కాట్రవులపల్లి దళిత కాలనీలో గ్రామస్తులతో అవగాహన సదస్సు నిర్వహించారు. తొలుత గ్రామంలో చిన్నారులతో ఆయన ముచ్చటించారు. పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. ఎలాంటి సమస్య వచ్చినా పోలీసులను సంప్రదించాలన్నారు. చట్టాన్ని చేతిలోకి తీసుకోకుండా అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 తదితర నెంబర్లకు కాల్ చేయాలన్నారు. ఆయన వెంట డిఎస్‌పి లతా కుమారి, సిఐ బి.సూర్యఅప్పారావు, ఎస్ఐ నాగార్జున రాజు, సిబ్బంది ఉన్నారు.

‘వైసిపికి తగిన బుద్ధి చెప్పాలి’

ప్రజాశక్తి -కరప

రానున్న ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెప్పాలని మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి, కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిశీలకులు కుడిపూడి సత్తిబాబు అన్నారు. గురజనాపల్లిలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైసిపి ప్రజా వ్యతిరేక విధనాలను వివరించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కటకంశెట్టి ప్రభాకర్, బుంగా సింహాద్రి, గుల్లిపల్లి శ్రీనివాసరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు చంద్రశేఖర్ ఎంపిక

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

జాతీయ స్థాయి సాఫ్ట్ టెన్నిస్ పోటీలకు మూలపేట విద్యార్థి బొడ్డు చంద్రశేఖర్ ఎంపికయ్యాడని హెచ్ఎం ఎం.హరిబాబు తెలిపారు. ఇటీవల పిఠాపురంలో నిర్వహించిన అండర్-19 సాఫ్ట్ టెన్నిస్ పోటీల్లో ప్రతిభ కనబర్చడంతో చంద్రశేఖర్ రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యాడన్నారు. చత్తీస్‌ఘడ్ రాష్ట్రం రాయపూర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో చంద్రశేఖర్ పాల్గొంటాడని తెలిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌ను ఎంపిటిసి సభ్యులు అడ్డాల పాప, లోవ కుమారి, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు అభినందించారు.

బాసుదేవ ఆచార్య మృతికి సిఐటియు నివాళి

ప్రజాశక్తి - కాకినాడ

మాజీ ఎంపీ బాసుదేవ ఆచార్య మృతికి సిఐటియు ఘనంగా నివాళులర్పించింది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. బాసుదేవ ఆచార్య తొమ్మిది సార్లు బెంగాల్లో బంకురా నియోజకవర్గం నుంచి ఎంపిగా ఎన్నికయ్యారని తెలిపింది. 2004 నుంచి 2014వరకు సిపిఎం పార్లమెంటరీ పార్టీ నాయకులుగా వ్యవహరించారని పేర్కొంది. విశాఖలో బిహెచ్‌ఇవి ప్రయివేటీకరణ కాకుండా నివారించడంలో ఆయన ముఖ్యభూమిక పోషించారని గుర్తు చేసింది. రైల్వే ఉద్యోగుల నాయకునిగా, కోల్ వర్కర్స్ నాయకులుగానూ, అఖిల భారత ఎస్ఐసి ఎజెంట్స్ నాయకునిగానూ, పలు సంఘాలకు ప్రత్యక్షంగా బాధ్యతలు నిర్వహించారని తెలిపింది. ఆయన మృతి తీరని లోటు అని, ఆయన కుటుంబానికి సంతాపం ప్రకటించింది.

ప్రకృతి వైపరీత్యాలపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - కాకినాడ

ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలో సరైన అవగాహన, అప్రమత్తతతో తీసుకునే చర్యలే తీవ్ర నష్టాలను నివారిస్తాయని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు పేర్కొన్నారు. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షుడు వైడీ రామారావు అధ్యక్షతన మంగళవారం ప్రకృతి వైపరీత్యాల సందర్భంలో తీసుకోవలసిన చర్యలపై ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో కమిషనర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత రెడ్‌క్రాస్ వ్యవస్థాపకులు జీన్‌హెన్రీడ్యూనాల్డ్, మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ వైడీ రామారావు తదితరులు పాల్గొన్నారు.

భవిత విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో 12 మంది వికలాంగ విద్యార్థులకు మంగళవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఎంఇఒలు ప్రభాకర్ శర్మ, కెవివి.చౌదరి అధ్యక్షతన జరిగిన సభలో మున్సిపల్ ఛైర్మన్ బొడ్డు తులసిమంగతాయారు, కౌన్సిలర్ తాటికొండ వెంకటలక్ష్మి చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎంఎల్.శివజ్యోతి, సిబ్బంది బి.దుర్గాప్రసాద్‌రెడ్డి, బి.ఆనందరావు పాల్గొన్నారు.

డయల్ యువర్ కలెక్టర్‌కు 7 ఫిర్యాదులు

ప్రజాశక్తి - కాకినాడ

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో వచ్చిన సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం 10:30 గంటల నుంచి 11.30 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాల్లో వివిధ ప్రాంతాల నుంచి ఏడుగురు వివిధ సమ్యలపై ఆమెకు ఫిర్యాదు చేశారు. ఫోను ద్వారా తెలియజేసిన సమస్యలను గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఒ కె.శ్రీధర్‌రెడ్డి, వివిధ సెక్షన్ల అధికారులు పాల్గొన్నారు.

ఎస్‌విలో ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే

ప్రజాశక్తి - తుని

పట్టణంలో ఎస్‌వి జూనియర్, డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు విద్యాసంస్థల కరస్పాండెంట్ సిహెచ్‌వి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ నృత్యాలు, విచిత్ర వేషధారణలతో విద్యార్థులు అలరించారు. చదువులో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహకాలను అందించారు. కరెస్పాండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎన్‌పి.రాజు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

ఆట స్థలం అభివృద్ధికి సహకరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

ఎంఎస్ఎన్ చారిటీస్ ఆటస్థలాన్ని అభివృద్ధి చేయాలని చార్టీస్ ఛైర్మన్ మల్లాడి కార్తీక్‌నాయర్ కోరారు. విద్యార్థులు, పిఎంసిలతో కలిసి ఆయన మీడియాతో మంగళవారం మాట్లాడారు. గత ఐదేళ్లుగా పాఠశాల, కళాశాల వెళ్లే రహదారి, ఆట స్థలం నీటిలో మునిగి పిల్లలకు ఇబ్బందికరంగా ఉండేదన్నారు. పిఎంసి కోరికపై స్పందించిన ఎంఎల్‌ఎ చంద్రశేఖర్ రెడ్డి రూ.50 లక్షలతో రహదారిని నిర్మించారన్నారు. అలాగే ఎంఎల్‌ఎ కల్పించు కుని ఆటస్థలాన్ని అభివృద్ధికి సహకరించాలని కోరారు.

రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్, గండేపల్లి

గడిచిన పది నెలల్లో 22 శాతం రోడ్డు ప్రమాదాలు తగ్గాయని ఎస్‌పి సతీష్‌కుమార్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం జగ్గంపేట పోలీస్‌స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. పెండింగ్ కేసులు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. అలాగే గండేపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. రికార్డులను పరిశీలించి లోపాలను సరిదిద్దాలని సూచించారు. హైవేలో ఎక్కువ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి చర్యలు తీసుకోవడంతో కొంత వరకూ ప్రమాదాలను అరికట్టగలిగామని ఎస్‌పి తెలిపారు. గంజాయి, పశువుల రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. త్వరలో గండేపల్లి పోలీస్ స్టేషన్ నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట పెద్దాపురం డిఎస్‌పి లతాకుమారి, సిఐ సూర్యఅప్పారావు, ఎస్ఐలు నాగార్జునరాజు, గణేష్‌కుమార్ ఉన్నారు.




మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి సతీష్ కుమార్

జాబ్‌మేళాలో 84 మంది ఎంపిక

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక వెంకటేశ్వరా డిగ్రీ కళాశాల్లో నిర్వహించిన మెగా జాబ్ మేళా లో 84 మంది ఎంపికయ్యారని మంగళ వారం కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కెవిఆర్ఎన్. నరసింహ రావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు వికాస ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహించారన్నారు. సుమారు 220 మందిని ఇంటర్వ్యూ చేయగా 84 మందిని ఎంపిక చేశారన్నారు. వీరందరికి వార్షిక వేతనం రూ.2.4లక్షలని, అపాయి మెంట్ ఆర్డర్ అందజేశారన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కె.మనోహర్, వికాస కో-డైరెక్టర్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.



జాబ్‌మేళాలో ఎంపికైన విద్యార్థులు